





మెదక్, ఏప్రిల్ 18 :
రాష్ట్రంలో మరోసారి ఎన్నికల నగరా మోగనున్నది. పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మళ్లీ మొదలు కానుంది. డిసెంబర్‌లో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్ని కలు పూర్తి కాగా, ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించారు. తాజాగా ప్రత్యేకాధికారుల పాలనలో ఉన్న మండల, జిల్లా ప్రజాపరిషత్‌లకు ఎన్నికలు నిర్వ హించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తు న్నది. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఓటర్ల జాబితా తయారీకి ఆదేశాలు జారీ చేశారు. పరిస్థితులు అనుకూలిస్తే మే నెలలోనే జడ్పీటీసీ, ఎంపీ టీసీ ఎన్నికల పోలింగ్ జరిగే అవకాశాలు ఉన్నాయి. హైదరాబాద్, మేడ్చల్ - మల్కాజిగిరి మినహా మిగిలిన అన్ని జిల్లాల కలెక్టర్లకు ఎన్నికల నిర్వహణపై ఎన్నికల సంఘం దిశానిర్దేశం చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం 2025 జూలై 10 నుంచి 2026 ఫిబ్రవరి 5 వరకు నవీకరించిన ఓటర్ల జాబితా ఆధారంగా ఈ ప్రక్రియ కొనసాగనుంది. ప్రాదేశిక నియోజకవర్గాల్లోని అదనపు ఓటర్లను గుర్తించి, వారిని సంబంధిత పంచాయతీలు, పోలింగ్ కేంద్రాల వారీగా వర్గీకరించాలని అధికారులు ఆదేశించారు. ఈ డేటాను సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ యూజర్ మాన్యువల్ ప్రకారం పోలింగ్ కేంద్రాలకు అనుసంధానించాల్సి ఉంటుంది. డేటాలో ఏవైనా లోపాలు ఉంటే ఈ నెల 23వ తేదీలోపు నివేదించాలని, ఆ తర్వాత ముసాయిదా ఓటరు జాబితాలను విడుదల చేసి, అభ్యంతరాల స్వీకరణ అనంతరం తుది జాబితాను ప్రకటిస్తామని ఎస్ఈసీ తాజా ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.



# పల్లెల్లో మోగనున్న ఎన్నికల నగారా



## సెట్విన్ శిక్షణ కేంద్రాల బలోపేతమే లక్ష్యం

**- సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్.గిరిధర్ రెడ్డి**

జహీరాబాద్ఏ, ప్రిల్ 18(ప్రజా జ్యోతి న్యూస్)ః
రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ సెట్విన్ శిక్షణ కేంద్రాల కో-ఆర్డినేటర్లతో శనివారం కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన

మిగతా 2లో...

## అందోలులో మంత్రి దామోదర సుడిగాలి పర్యటన

7 లో..

- విద్యుత్ ఉపకేంద్రం, ఈ లైబ్రరీ, హెల్ప్ డెస్క్ లను ప్రారంభించిన మంత్రి
- సమీకృత భవన సముదాయం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన
- తెలంగాణ ప్రభుత్వం లో విద్య, వైద్యానికి సముచిత ప్రాధాన్యం ఉందంటూ పునరుద్ఘాటన

అందోలు, ఏప్రిల్18, (ప్రజాజ్యోతి):
శనివారం మంత్రి దామోదర రాజనర్సింహ అందోలులో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా అందోల్ లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. శివంపేట్ లోని జోగిపేట పాలిటెక్నిక్ కళాశాలలో న్యూలాండ్ ఫౌండేషన్ సీఎస్ఆర్ రూ.43 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన మెకానికల్ వర్క్‌షాప్ షెడ్‌ను మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. పాలిటెక్నిక్ కాలేజీలో డి ఎం ఎఫ్.టి 6లక్షల రూపాయలతో ఏర్పాటుచేసిన హై మాస్ ఎల్ఈడీ 4 స్ట్రీట్ లైట్లను ప్రారంభించారు.



# సెట్విన్ శిక్షణ కేంద్రాల బలోపేతమే లక్ష్యం

**- సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్.గిరిధర్ రెడ్డి**



**జహీరాబాద్ఏ, ప్రిల్ 18(ప్రజా జ్యోతి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ సెట్విన్ శిక్షణ కేంద్రాల కో-ఆర్డినేటర్లతో శనివారం కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శిక్షణ కేంద్రాల ప్రస్తుత పనితీరును సమీక్షించిన చైర్మన్, భవిష్యత్తులో చేపట్టబోయే నూతన కోర్సులు, కార్యక్రమాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిరుద్యోగ యువతకు నాణ్యమైన శిక్షణ అందించి, వారిని స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించడమే లక్ష్యంగా పని చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్న డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ డైరెక్టర్ జె.రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలను చేరవేయడంలో డిజిటల్ ప్లాట్‌ఫారమ్ ఏ విధంగా ఉపయోగ పడుతుందో వివరించారు. ఈ సమావేశంలో సెట్విన్ అధికారులు అకౌంట్స్ ఆఫీసర్ సురేష్ బాబు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జగన్నాథన్, ట్రైనింగ్ ఇంచార్జ్ ఎం.నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మారేపల్లి గ్రామంలో "ఆరైవ్ అలైవ్ "కార్యక్రమం నిర్వహణ

**గ్రామ ప్రజలకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన- ఎస్సై సోమేశ్వరి**




**కొండాపూర్ ప్రజా జ్యోతి :** మండల పరిధిలోని మారేపల్లి గ్రామంలో శనివారం "ఆరైవ్ అలైవ్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ, సర్పంచ్, గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతకు సంబంధించిన ముఖ్యమైన నియమాలను వివరించి, హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై ప్రత్యేకంగా సూచనలు ఇచ్చారు. అలాగే, ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, యువకులు, వాహనదారులు పాల్గొని ట్రాఫిక్ భద్రతపై అవగాహన పెంపొందించుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ప్రజల్లో చైతన్యం పెరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పట్నం సంగీత అనిల్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పటాన్‌చెరు అభివృద్ధికి నిధుల కోసం వినతి

**-మంత్రి గడ్డం వివేక్‌ను కలిసిన కాట శ్రీనివాస్ గౌడ్**



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి:** పటాన్‌చెరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని కోరారు. తెలంగాణ సచివాలయంలో శనివారం రోజు ఆయన తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, పటాన్‌చెరు మండలంలో పలు అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయని, ముఖ్యంగా రహదారులు, కాలువలు, తాగునీటి సదుపాయాలు, పారిశుధ్య సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమస్యలను పరిష్కరించడానికి తక్షణం నిధులు మంజూరు చేయాలని ఆయన వినతిపత్రం సమర్పించారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని కాట శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. పటాన్‌చెరు అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ప్రజా సమస్యల పరిష్కారం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని స్పష్టం చేశారు. నిధుల కేటాయింపుపై సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అధికారులతో చర్చించి తగిన నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 18:** నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని కౌన్సిలర్ షారుక్ ఖాన్ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ వాటర్ ట్యాంకర్ ద్వారా ప్రజలకు నీటిని సరఫరా చేశారు. ఈ సందర్భంగా స్థానికులు కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇల్లుకు పెయింట్ వేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి



**కొండాపూర్ ప్రజా జ్యోతి :** మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో అదే గ్రామానికి చెందిన జమాల్ అనే వ్యక్తి ఇల్లుకు పెయింట్ వేస్తుండగా 11 కె.వి కరెంటు షాక్ తగలడంతో వ్యక్తి మృతి చెందాడు ఎస్సై సోమేశ్వరి కథనం ప్రకారం మృతుని భార్య అస్గరి బేగం పిర్యాదు మేరకు భర్త మహమ్మద్ జమాల్ కులం ముస్లిం, వృత్తి కూలి పని, నివాసము: గొల్లపల్లి గ్రామం,మృతుడు ఫిర్యాది భర్త అయిన మహమ్మద్ జమాల్, వ: 36 సంవత్సరాలు కులం: ముస్లిం, వృత్తి పెయింటింగ్ పని రోజు మాదిరిగానే శనివారం తన గ్రామంలోనే తెలుగు విట్టల్ అనే వ్యక్తి దగ్గర పెయింటింగ్ పని చేయడానికి వెళ్ళి అక్కడ ఇంటిపైన పెయింటింగ్ చేస్తుండగా అందజా 10 గంటల సమయంలో మహమ్మద్ జమాల్ చేతిలో ఉన్న పెయింటింగ్ రోలర్ ప్రమాదవషాత్తు తన పై నుండి వెళ్తున్న 11 కేవీ అల్యూమినియం వైర్ కు తగిలి క్రింద పడగానే వెంటనే సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొనివెళ్ళగా, అక్కడ డాక్టర్ పరిశీలించి కరెంట్ షాక్ కొట్టడం వలన చనిపోయినాడు అని తెలిపినారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# మొక్కజొన్న సాగుపై రైతులకు అవగాహన

**- ఆకట్టుకుంటున్న మొక్కజొన్న 609 రకం**



**జహీరాబాద్, ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి న్యూస్):** సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం చిక్కేపల్లి గ్రామంలో శనివారం శ్రీ రామ అగ్రి జెనెటిక్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ వారు 609 మొక్కజొన్న రకంపై నిర్వహించిన మెగా ఫీల్డ్ డే కార్యక్రమం అత్యంత విజయవంతమైంది. స్థానిక రైతు అంజన్న సాగు చేసిన మొక్కజొన్న క్షేత్రాన్ని ఈ సందర్భంగా ఇతర రైతులకు ప్రదర్శించారు. మొక్కజొన్న 609 రకం విత్తనాలతో ఆశించిన దానికంటే మించిన దిగుబడి రావడంతో రైతు అంజన్న తన పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశారు. కంకి పరిమాణం, గింజ నాణ్యత అద్భుతంగా ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ క్షేత్ర ప్రదర్శనకు చుట్టుపక్కల గ్రామాల నుండి సుమారు 75 నుండి 85 మంది రైతులు హాజరయ్యారు. పంట ఎదుగుదల మరియు దిగుబడిని చూసి తోటి రైతులు హర్షం వ్యక్తం చేశారు. విత్తన నాణ్యత. దిగుబడి పట్ల అటు రైతులు, ఇటు డీలర్లు కూడా పూర్తి సంతృప్తిగా ఉన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి విభాగానికి చెందిన ఈ. మహేష్, డీలర్లు రైతులు పాల్గొని పంట సాగులోని మెళకువలను అడిగి తెలుసు కున్నారు. తక్కువ పెట్టు బడితో నాణ్యమైన దిగుబడిని ఇచ్చే ఇటువంటి వంగడాలను సాగు చేయడం వల్ల రైతులకు మంచి లాభాలు లభిస్తాయని ఈ సందర్భంగా ప్రతినిధులు పేర్కొన్నారు.

# అల్గోల్ మెథడిస్ట్ చర్చి నిర్మాణానికి విరాళం

**-అందజేసిన జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ**



**జహీరాబాద్, ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి న్యూస్):** నియోజకవర్గ జహీరాబాద్ మండలంలోని అల్గోల్ గ్రామంలోని మెథడిస్ట్ చర్చి కమిటీ సభ్యులు అనిల్ విజ్ఞప్తి మేరకు జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ తన వంతుగా విరాళంగా ఇరవై వేయిల రూపాయలు గల చెక్కును శనివారం చర్చి పాస్టర్ పి.సుందర్ రాజ్, అల్లిపూర్ పాస్టర్ సామ్యూల్, రాజు చర్చి లెమన్, బిఆర్ఎస్ నాయకులు అనిల్ కు అంద జేశారు. ఈ సందర్భంగా చర్చి నిర్మాణానికి సహకరించిన తట్టు నారాయణ కు కమిటీ సభ్యులు శాలువా పూలమాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేసారు.

# అరైవ్ అలైవ్‌తో అవగాహన

- రక్తదానంతో సేవా స్ఫూర్తి

-ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 18:** శాంతిభద్రతల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతగా 'అరైవ్ అలైవ్' వంటి కార్యక్రమాల ద్వారా రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా నారాయణఖేడ్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది.ఈసందర్భంగాఎమ్మెల్యేమాట్లాడుతూ..నారాయణఖేడ్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని సూచిస్తూ, వాహనం నడుపుతున్నప్పుడు ఫోన్ మాట్లాడకూడదని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని హెచ్చరించారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.త్వరలోనే నియోజకవర్గంలో డ్రైవింగ్ లైసెన్స్ డ్రైవ్ మరియు ఇన్సూరెన్స్ మేళాలు నిర్వహిస్తామని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.అలాగే ప్రతి ఆరోగ్యవంతుడైన యువకుడు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని, రక్తదానం వల్ల ఆరోగ్యానికి ఎలాంటి నష్టం లేదని, పైగా కొత్త రక్తం ఏర్పడి శరీరం మరింత ఉత్సాహంగా మారుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి, సిఐలు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఎస్సైలు శ్రీశైలం, రామకృష్ణ, వెంకటేశ్వరరావు, దుర్గా రెడ్డి, పోలీస్ సిబ్బంది, లయన్స్ క్లబ్ నారాయణఖేడ్ అధ్యక్షులు సాయి సంగమేశ్వర్, బాధ్యులు శేఖర్, రాజు, యూసుఫ్, వైద్య సిబ్బంది, కౌన్సిలర్లు బాణాపురం రాజు, షారుఖ్ ఖాన్, మహేష్ చౌహాన్, సుబుర్ మరియు రక్తదానం చేసిన స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

# నారాయణ ముదిరాజ్ కు అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డు

**అందోలు, ఏప్రిల్18, (ప్రజాజ్యోతి):** సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృత పరుస్తున్నందుకు గాను మెగాసిటీ నవకల వేదిక, మదర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 136 జయంతిని పురస్కరించుకొని అందోల్ మండలం నాదులాపూర్ గ్రామానికి చెందిన 'తెలంగాణ ముదిరాజ్ సామాజిక చైతన్య సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు బానిస నారాయణ ముదిరాజ్' కు అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డు(2026) అందుకున్నారు. తెలంగాణ సారస్వత పరిషత్ బొగ్గులకుంట లో శుక్రవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి, రిటైర్డ్ డిసిపి. ఆర్ ఎస్ వి. బద్రీనాథ్, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం లు అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఎక్సలెన్స్ అవార్డు పొందిన బానిస నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ.. అవార్డుతో నాపై మరింత బాధ్యత పెరిగిందని ఆయన అన్నారు. అణగారిన కులాల బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ముదిరాజ్ కులస్తుల హక్కుల సాధనకు చివరివరకు పోరాడుతానని ఆయన అన్నారు.




# కంటికాటుక ఆకు (గుంట గలగర ఆకు లేదా భృంగరాజ్, ఎక్లిప్తా ఆల్బ ) ఒక ముఖ్యమైన ఔషధ మొక్క.. నిగ నిగ గలాడే జుట్టుకు దివ్య ఔషధం



**కల్హేర్. 18.ఏప్రిల్. ప్రజా జ్యోతి :** కుంటాల గలాకరా ఆకులు ప్రధానంగా జుట్టు పెరుగుదల, కలింగ, కంటి సమస్యలు మరియు చర్మ ఆరోగ్యానికి ఉపయోగపడతాయి.ఉపయోగాలు:జుట్టు ఆరోగ్యం: ఆకులను బుట్టర్మిల్క్‌తో కలిపి పేస్ట్ చేసి తల స్కేల్ప్ మీద పూస్తే జుట్టు దట్టంగా, నలుపుగా పెరుగుతుంది. జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది మరియు దందురులకు మంచిది.కంటి సమస్యలు: ఆకుల రసాన్ని కళ్ళకు చుట్టుకొట్టుకోవడం వల్ల కంటి ఎర్రటి, అలసట తగ్గుతాయి. ఐతే ఇది సంప్రదాయ చికిత్స మాత్రమే, వైద్య సలహా తీసుకోవాలి.ఇతర ప్రయోజనాలు: లివర్ సమస్యలు (జాండిస్), రక్తపోటు, మైగ్రేన్, చర్మ గాయాలకు ఉపయోగిస్తారు. ఆకులు కరిపించి పొడి చేసి ఆహారంలో కలిపి తీసుకోవచ్చు.హెచ్చరిక: ఔషధ ఉపయోగానికి డాక్టర్ సలహా తప్పనిసరి. అధిక మోతాదు అలర్జీలు కలిగించవచ్చు.చెట్లు (మొక్కలు) పెంచే విధానం:కంటికాటుక ఒక శాఖాకార మొక్క (హెర్బల్ ), చెట్టు కాదు. తడి, మెత్తని నేలలో సులభంగా పెరుగుతుంది. నెల్లూరు వంటి ప్రాంతాలకు సరిపోతుంది.విత్తు/కట్: ఆకులు లేదా బీజాలతో ప్రజననం. తడి నేలలో 1-2 సెం.మీ లోపల నాటండి.నేల: రసాయనిక సారమైన, మట్టి లేదా కట్టెర నేల (పి. ఏజ్.5.5-7.5). మంచి డ్రైనేజీ అవసరం.నీరు: క్రమం తప్పకుండా నీళ్ళు పెట్టండి, కానీ నత్త ఉండకూడదు. వర్షాకాలంలో బాగా పెరుగుతుంది.కాంతి: పూర్తి ఎండలో లేదా అర్ధ నీడలో. 20-30°డిజ ఉష్ణోగ్రత సరిపోతుంది.ఒరక్షణ: మొక్క పెరిగిన తర్వాత (4-6 వారాలు) ఆకులు కత్తిరించి ఉపయోగించవచ్చు. ఆకలను పునరుత్పత్తి చేస్తుంది.సమయం: ఏడాది పొడవుండి పెంచవచ్చు, శీతాకాలంలో లోపల పెంచండి.ఈ మొక్క ఇంటి తోటలో సులభంగా పెరుగుతుంది మరియు ఔషధ అవసరాలకు ఉపయోగపడుతుంటకాటుక ఆకు (భృంగరాజ్ లేదా ఎక్లిప్తా ఆల్బ , )గుంటగలగర ఆకు) ఆయుర్వేదంలో ప్రసిద్ధ ఔషధ మొక్క. దీని ఆకులు, పేస్ట్, పొడి రూపాల్లో వివిధ రుగ్మతల చికిత్సకు ఉపయోగిస్తారు.ప్రధాన ఔషధ ఉపయోగాలు:జుట్టు ఆరోగ్యం:జుట్టు రాలడాన్ని ఆపి, దట్టంగా పెరగడానికి ప్రమోటర్. ఆకుల పేస్ట్‌ను తేనె లేదా నువ్వుల నూనెతో కలిపి స్కేల్ప్ పై పూస్తే తెల్లజుట్టు తగ్గి, కలింగ పెరుగుతుంది. విటమిన్ ఙు సమృద్ధి వల్ల ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతుంది.కంటి సమస్యలు:కంటి ఎర్రటి, అలసట, దుమ్ము సమస్యలకు ఆకుల రసం లేదా పేస్ట్‌ను చుట్టూ పూస్తే ఉపశమనం. సంప్రదాయ కాటుక తయారీలో కూడా ఉపయోగిస్తారు.కాలేయ రుగ్మతలు:జాండిస్, కామెర్లు, లివర్ డ్యామేజ్‌కు కషాయం (5గ్ర పొడి ం నీరు) రోజుకు 2 సార్లు తాగితే మెరుగవుతుంది.చర్మ రుగ్మతలు:సోరియాసిస్, చర్మ గాయాలు, చుండ్రు, ఇన్ఫెక్షన్లకు యాంటీ-మైక్రోబియల్ గుణాలు. పేస్ట్ వేస్తే ఉపశమనం.ఇతర ఉపయోగాలు:దగ్గు, జలుబు, గొంతు చికాకు: పొడి ం తేనె తాగండి.రక్తహీనత, ఉబ్బసం, మైగ్రేన్‌కు సహాయకం.మహిళల్లో రుతు సమస్యలు, పురుషుల్లో వీర్య శక్తి పెంచడం.ఉపయోగ విధానాలు:పేస్ట్: తాజా ఆకులు గుజ్జుగా చేసి స్థానికంగా పొట్టుకోవడం.పొడి: ఆకులు ఎండ్జి పొడి చేసి 3-5గ్ర రోజుకు తేనె/పాలతో.కషాయం: పొడి ం నీరు మరగించి తాగడం.నూనె: భృంగరాజ్ నూనె (ఆకులు ం నువ్వుల నూనె) జుట్టు మసాజ్‌కు.హెచ్చరికలు: గర్భిణీలు, పిల్లలు, అలర్జీ ఉన్నవారు వైద్య సలహా తీసుకోవాలి. అధిక మోతాదు కడుపు సమస్యలు కలిగించవచ్చు. ఔషధ ఉపయోగం ముందు ఆయుర్వేద డాక్టర్ సంప్రదించండి.కాటుక ఆకు (భృంగరాజ్ లేదా గుంటగలగర ఆకు, ఎక్లిప్తా ఆల్బ ) ఒక సులభంగా పెరిగే ఔషధ మొక్క. ఇది శాఖాకార మొక్క (హెర్బల్ ), చెట్టు కాదు. నెల్లూరు వంటి తడి, వెచ్చని ప్రాంతాల్లో ఇంటి తోటలో లేదా పొట్టల్లో సులభంగా పెంచుకోవచ్చు. మునుపటి చర్చల ఆధారంగా ఇక్కడ పూర్తి పెంచే విధానం:1. ప్రజననం (ప్రొపగేషన్ ):బీజాలు/కట్: తాజా పొడవైన ఆకులతో కట్ (10-15 సెం.మీ) తీసి, నీటిలో 2-3 రోజులు ఉంచండి. లేదా పండిన బీజాలను (కాయలు) వాడండి.సమయం: వర్షాకాలం (జూన్-సెప్టెంబర్) లేదా శీతాకాలం ప్రారంభంలో మంచిది.2. నేల తయారీ:రసాయనిక సారమైన (లోమీ /శాండీ లోమ్ ), మంచి డ్రైనేజీ ఉన్న మట్టి నేల (జూన 5.5-7.5).50% మట్టి ం 30% ఇసుక ం 20% పూట ఎరువు (కంపోస్ట్ ) కలిపి సిద్ధం చేయండి.3. నాటడం:కట్‌లను లేదా బీజాలను 1-2 సెం.మీ లోపల నాటండి. దూరం: 20-30 సెం.మీ మధ్య.పాట్‌లో పెంచుతే 6-8 అంగుళాల డయామెటర్ పాట్ సరిపోతుంది.4. సంరక్షణ:నీరు: మొదటి వారంలో రోజూ తడిగా ఉంచండి. తర్వాత నేల ఎలుముకోగానే నీళ్ళు పెట్టండి (వారానికి 2-3 సార్లు). నత్త ఎందుకు అనుకూలం కాదు.కాంతి: పూర్తి ఎండ (6-8 గంటలు) లేదా అర్ధ నీడ. 20-30°డిజ ఉష్ణోగ్రత ఉత్తమం.ఎరువు: 4 వారాల తర్వాత వాణిజ్య బల్ల నైట్రోజన్ ఎరువు (ఎన్ :పి :కే 10:10:10) 2 వారాలకు ఒకసారి పెట్టండి. ఆర్గానిక్‌గా వర్మీ కంపోస్ట్ లేదా గోమయం ఉపయోగించవచ్చు.పిల్లలు/వ్యాధులు: అధిక తడి వల్ల ఆకులు పడిపోతాయి. ఫంగస్ వచ్చినా నీరు తగ్గించి నీమ్ నూనె పూసండి.5. గెలుపు మరియు ఉపయోగం:4-6 వారాల్లో 20-30 సెం.మీ ఎత్తు పెరుగుతుంది. ఆకులు కత్తిరించి ఉపయోగించవచ్చు -- మొక్క పునరుత్పత్తి చేస్తుంది.ఏడాది పొడవుండి పెంచుకోవచ్చు. శీతాకాలంలో లోపల తరలించండి.చిట్కాలు: నెల్లూరు వంటి ఇస్ట్ ప్రాంతంలో వర్షాలు ఎక్కువఅగా పెరుగుతుంది. పాట్ పెంచుతే మొక్కలు 1-2 అడుగుల ఎత్తుకు పెరుగుతాయి. ఔషధ ఉపయోగానికి తాజా ఆకులే ఉపయోగించండి.కాటుక ఆకు (భృంగరాజ్ లేదా ఎక్లిప్తా ఆల్బ , గుంటగలగర ఆకు) పంటలో (ఇది చెట్టు కాకుండా శాఖాకార మొక్క) సాధారణ సమస్యలు ముఖ్యంగా పర్యావరణం, నీటి సమస్యలు, పెస్ట్‌ల వల్ల వస్తాయి. మునుపటి చర్చలు మరియు సాధారణ ఔషధ మొక్కల సమస్యల ఆధారంగా ఇక్కడ ప్రధానవి:1. అధిక తడి మరియు నత్త (వాటర్లోగ్గింగ్ ):లక్షణాలు: ఆకులు పసుపు రంగు చెంది, పడిపోతాయి; మొక్క ఎదుగుదల ఆగిపోతుంది.కారణం: తడి నేలలో ఫంగల్ ఇన్ఫెక్షన్ (రూట్ రోటీ ).పరిష్కారం: మంచి డ్రైనేజీ నేల వాడండి. నత్త వచ్చినప్పుడు నీరు తగ్గించి, నీమ్ పొడి చల్లండి.2. ఆకులు పడిపోవడం లేదా ఎండిపోవడం (లీఫ్ డ్రాప్ /డ్రయింగ్ ):లక్షణాలు: ఆకులు సడలుతూ పడతాయి; కొత్త పెరుగుదల లేదు.కారణం: తక్కువ నీరు, అధిక ఎండ లేదా పోషకాహార లోపం (నైట్రోజన్).పరిష్కారం: క్రమం తప్పకుండా నీళ్లు పెట్టండి (నేల ఎలుముకునేంత). ఫూఖ ఎరువు (10:10:10) 4 వారాలకు ఒకసారి ఇవ్వండి.3. పెస్ట్‌లు (పిస్ట్స్ ):అఫిడ్స్/చిన్న పురుగులు:ఆకులపైకలిసిపోతాయి,రసంతీసుకుంటాయి.వాంపుల ం/స్నేహిల్స్:ఆకులను తినేస్తాయి.పరిష్కారం: నీమ్ నూనె (5ఎత్రీ/లీటర్ నీరు) పిచికారీ చేయండి. ఆర్గానిక్ ఇన్‌సెక్టిసైడ్ వాడండి. మొదటి రోజుల్లో చుట్టూ రక్షించండి.4. వ్యాధులు (డీజీసెస్ ):ఫంగల్ ఇన్ఫెక్షన్: ఆకులపై మచ్చలు, పొడి పూసినట్టు.కారణం: అధిక తేమ, గాలి రసం.పరిష్కారం: ఆకులను తొలగించి కాల్చివేయండి. కాపర్ ఆధారిత ఫంగసైడ్ (2గ్ర/లీటర్) పిచికారీ. అంతరాలు పాటించండి.5. ఇతర సమస్యలు:ఎదుగుదల తగ్గడం: తక్కువ కాంతి లేదా చల్లని వాతావరణం (10°డిజ కంటే తక్కువ).పరిష్కారం: పూర్తి ఎండలో పెట్టండి. శీతాకాలంలో లోపల తరలించండి.చిట్కా: నెల్లూరు వంటి ప్రాంతంలో వర్షాలు ఎక్కువ కాబట్టి డ్రైనేజీ పాట్‌లు ఉపయోగించండి. సమస్యలు తీవ్రంగా ఉంటే స్థానిక వ్యవసాయాధికారి సలహా తీసుకోండి. రెగ్యులర్ చెక్ చేస్తే 90% సమస్యలు నివారించవచ్చు.

# అంగన్వాడి కేంద్రంలో యాన్యువల్ డే,పోషణ్ పక్వాడ వేడుకలు

**-పిల్లలకు ప్రతిభాపత్రాల ప్రదానం -చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన**



**కొండాపూర్ ప్రజా జ్యోతి :**
మండల పరిధిలోని చెర్ల గోపులారం గ్రామ అంగన్వాడి సెంటర్లో యాన్యువల్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు ప్రతిభా పత్రాలు అందజేయడంతో పాటు, పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ అనసూయ మాట్లాడుతూ, గ్రామ ప్రజలు అంగన్వాడి సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలు ప్రైవేటు స్కూళ్లకు ఏమాత్రం తీసిపోకుండా అభివృద్ధి చెందుతున్నాయని, పిల్లలకు అందించాల్సినఅన్నిసేవలను సమర్ధవంతంగా అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు అంగన్వాడి సెంటర్ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, పిల్లలకు అందుతున్న పోషణాహారం, విద్యా బోధన, ఆరోగ్య సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, ఉపాధ్యాయురాలు పద్మ, సర్పంచ్ మహేశ్వరి. అంగన్వాడి ఆయా నిరూప . వార్డు మెంబర్లు సుజాత. వీరమని. అంగన్వాడి పిల్లల తల్లులు. సుజాత. సూర్య కళ. నాగమణి. రజిని. మనీషా. పాల్గొన్నారు.

# తమిళనాడు సాదారణ ఎన్నికల బందోబస్తు విధులకు ని హాజరౌతున్న హోమ్ గార్డ్ సిబ్బందికి మెడికల్ మరియు కనీస అవసరాల కిట్లు పంపిణీ

**విధుల్లో ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి, సంగారెడ్డి జిల్లా కు మంచి పేరు తీసురావాలి : జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్**






**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :**
తమిళనాడు రాష్ట్రంలో జరుగనున్న సాదారణ ఎన్నికల నేపథ్యంలో బందోబస్తు విధులకు సంగారెడ్డి జిల్లా నుండి వెళుతున్న 38 మంది హోమ్ గార్డ్ సిబ్బందికి జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ మెడికల్ మరియు కనీస అవసరాల కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఎన్నికల విధులు అత్యంత బాధ్యతాయుతమైనవని, సిబ్బంది తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. దూర ప్రాంతాలలో విధులు నిర్వహించేందు వెళుతున్న సిబ్బంది బాగోగులను దృష్టిలో ఉంచుకొని, అవసరమైన ప్రాథమిక ఔషధాలు, బిస్కెట్స్, వ్యక్తిగత అవసరాల సామగ్రి అందుబాటులో ఉండేలా ఈ కిట్లు అందజేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. అలాగే విధుల్లో అప్రమత్తంగా ఉండి, ఎలాంటి పరిస్థితులనైనా సమర్థంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, సంగారెడ్డి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఆరోగ్య పరంగా ఎలాంటి సమస్యలున్న నేరుగా సంగారెడ్డి జిల్లా పోలీసు డ్యూటి డాక్టర్ కు కాల్ చేసి, మెడిసిన్స్ వివరాలను తెలుకోవచ్చు అన్నారు. విధి నిర్వహణలో లేదా వ్యక్తిగత సమస్యలున్నా సంబంధిత అధికారుల ద్వారా నా దృష్టికి తీసుకురాలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఆర్ డిఎస్పీ నరేందర్, పోలీసు డ్యూటి డాక్టర్ జ్యోతి, డానియెల్ ఆర్ఐ హోమ్ గార్డ్స్, ఆర్ఐ లు సురేష్ నాయక్, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రావ్, బందోబస్తు విధులకు వెళుతున్న ఆర్.ఎస్ఐ అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

# జనగణన 2027కు సన్నాహాలు- ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభం

**-పెద్ద శంకరంపేట తహసిల్దార్ ప్రభుదాస్**




**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;**
జిల్లాలో జనగణన 2027 నిర్వహణకు సంబంధించి ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో మొత్తం 88 మంది పాల్గొంటుండగా, వీరిని రెండు బ్యాచ్లుగా విభజించారు. ప్రతి బ్యాచ్లో 44 మంది చొప్పున శిక్షణ పొందుతున్నారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరిగే ఈ శిక్షణలో ఫీల్డ్ స్థాయిలో హెచ్ఎల్బీ (ఎశీబంవశ్రీఱఅస్త్ర దీశ్రీశీషిఎ) మ్యాపింగ్ ఎలా చేయాలి, సర్వే ప్రక్రియను ఎలా నిర్వహించాలి అనే అంశాలపై సమగ్ర అవగాహన కల్పిస్తున్నారు. అలాగే 33 కాలములతో ఉన్న ఫార్మాట్ను సరైన విధంగా ఎలా నింపాలి అనే విషయాలను వివరంగా బోధిస్తున్నారు. శిక్షణ సమయంలో పాల్గొనేవారికి ఎదురయ్యే సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశాన్ని కూడా అధికారులు కల్పిస్తున్నారు. పాల్గొనేవారికి భోజన సదుపాయం ఏర్పాటు చేసి, ఆరు రోజులపాటు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, ఆర్డీవో తదితర ఉన్నతాధికారులు పరిశీలించే అవకాశమున్నట్లు అధికారులు తెలిపారు. జనగణన పనులను ఖచ్చితత్వంతో నిర్వహించేందుకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు.

# ప్రజల మాటే ఫైనల్

**- అమీన్ పూర్ ఎస్టిపిపై ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి కీలక ప్రకటన**



**పటాన్ చెరు/ప్రజాజ్యోతిః**పటాన్చెరు నియోజకవర్గంలో అమీన్ పూర్ ఎస్టిపి (సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్) అంశం కీలక మలుపు తిరిగింది. ప్రజల అభిప్రాయాలకే ప్రాధాన్యం ఇస్తామని, అవసరమైతే ప్లాంట్ను ఇక్కడి నుండి తరలించడం లేదా పూర్తిగా రద్దు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఉదయం అమీన్ పూర్ డివిజన్ పరిధిలోని 993 సర్వే నంబర్ లో ప్రతిపాదిత ఎస్టిపి స్థలాన్ని ఎమ్మెల్యే సందర్శించి, ఆయా కాలనీల ప్రజలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్ పూర్ ప్రాంతంలో మురుగు నీటి శుద్ధి కోసం కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో ఎస్టిపి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అయితే, ఈ ప్లాంట్ వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్న భయంతో స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మెజార్టీ ప్రజల అభిప్రాయాన్ని గౌరవిస్తూ, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులతో చర్చించి ఎస్టిపిని తరలించడం లేదా రద్దు చేసే దిశగా ప్రభుత్వంతో మాట్లాడతామని ఎమ్మెల్యే తెలిపారు. అవసరమైతే ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజల ఆందోళనలకు విరుద్ధంగా అమీన్ పూర్ ఎస్టిపి ఏర్పాటు చేయబోమని హామీ ఇచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యేక పైపులైన్ ద్వారా మురుగు నీటిని నక్కవాగులోకి మళ్లించే ప్రత్యామ్నాయాన్ని కూడా పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, ఎస్టిపి పనులను తక్షణమే నిలిపివేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్కు ఆదేశాలు జారీ చేశారు. ఈ అంశంపై అనవసర రాజకీయాలు చేయకుండా ప్రజల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, జలమండలి అధికారులు పద్మజ, సుబ్బారాయుడు తదితరులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి ఆరోగ్యవంత వ్యక్తి రక్తదానం చేయాలి

**నారాయణఖేడ్, ఏప్రిల్ 18:**
ప్రతి ఆరోగ్యవంత వ్యక్తి రక్తదానం చేయాలని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఓంప్రకాష్, సంగారెడ్డి,మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎం.ఏ ఖైసర్,సంతోష్ రావు పాటిల్ అన్నారు. శనివారం నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, లయన్స్ క్లబ్ సహకారంతో నిర్వహించిన రక్తదానశిబిరం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రక్తదానం మహాదానం అని, ఇది ప్రాణాలను కాపాడే అత్యంత



విలువైన సేవ అని అన్నారు. ప్రతి ఆరోగ్యవంతుడు కనీసం మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని సూచించారు. ప్రమాదాలు, అత్యవసర పరిస్థితులు, శస్త్రచికిత్సలు వంటి సందర్భాల్లో రక్తం అవసరం పెరుగుతుందని, రక్త నిల్వలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, యువకులు,స్వచ్ఛంద సేవకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి నిర్వాహకులు ప్రశంసలు తెలియజేసి, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకట్ రెడ్డి, సిఐలు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి ఆయా మండలాల ఎస్సైలు, లయన్స్ క్లబ్ నారాయణఖేడ్ అధ్యక్షులు సాయి సంగమేశ్వర్, బాధ్యులు రాజు, శేఖర్, యూసుఫ్ , జర్నలిస్ట్ పరమేష్, ఫయాజ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణను అవమానిస్తే సహించం

**- బగ్గుమన్న ఎన్ఎస్‌యూఐ శ్రేణులు**



**నర్సాపూర్, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని ఉద్దేశించి పార్లమెంటులో చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఎన్ఎస్‌యూఐ శ్రేణులు భగ్గుమన్నారు. రాష్ట్ర ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన ఎంపీ తేజస్వి సూర్య వైఖరిని నిరసిస్తూ, శనివారం పట్టణ కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద భారీ నిరసన చేపట్టి ఎంపీ దిష్టిబొమ్మను దహనం చేశారు. **త్యాగాల రాష్ట్రంపై.. విమర్శలా:**వందలాది మంది అమరవీరుల త్యాగాల పునాదులపై, దశాబ్దాల పోరాట ఫలితంగా ఏర్పడిన తెలంగాణను పాకిస్థాన్‌తో పోల్చడం సిగ్గుచేటని ఎన్ఎస్‌యూఐ నాయకుడు చార్ల ఆంజనేయులు మండిపడ్డారు. ఇలాంటి వ్యాఖ్యలు కోట్లాది మంది తెలంగాణ ప్రజల మనోభావాలను గాయపరచడమేనని అన్నారు. రాజకీయాల కోసం రాష్ట్రాన్ని కించపరిచేలా మాట్లాడితే చూస్తూ ఊరుకోబోము.. గట్టిగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. తెలంగాణ అస్తిత్వాన్ని కించపరిచిన వారు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు సునీల్ యాదవ్, సాయి చరణ్, దొంతుల లక్ష్మణ్, వినోద్ నాయక్, బోయి ఆంజనేయులు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పేట మహిళా సర్పంచ్‌ను అగౌరపరుస్తున్న ఉప సర్పంచ్

**గ్రామపంచాయతీ తెలియకుండా పనులు చేయిస్తున్న ఉపసర్పంచ్**

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;**
మేజర్ గ్రామపంచాయతీ అయిన పెద్ద శంకరంపేట మహిళ సర్పంచ్ జంగం రేణుకను ఉప సర్పంచ్ రాజు గౌడ్ అన్ని విధాలుగా అగౌరపరుస్తున్నారని శనివారం పెద్ద శంకరంపేట్ గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట సర్పంచ్ జంగం రేణుక శ్రీనివాస్ తో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా సర్పంచ్ జంగం రేణుక మాట్లాడుతూ గ్రామపంచాయతీకి తెలియకుండా ఉపసర్పంచ్ రాజు గౌడ్ అన్ని తానే ప్రతి వీధిలో గ్రామపంచాయతీ నల్ల కలెక్షన్లు ఆయనకు నచ్చిన వ్యక్తులకు ఇస్తున్నారని పేర్కొన్నారు. గ్రామపంచాయతీకి ఎలాంటి ఇన్ఫర్మేషన్ ఇవ్వకుండా దోమల మందు కొట్టిస్తూ స్టేటస్ లో పెట్టుకొని అంతా తానే నడిపిస్తున్నట్లు వ్యవహరిస్తున్నాడని విమర్శించారు. మహిళా సర్పంచ్ కావడంతో తన పట్ల చిన్నచూపు చూస్తూ అన్ని మేమే అన్ని రకంగా వ్యవహరిస్తూ గ్రామపంచాయతీపై అజమాయేసి చలాయిస్తున్నారని పేర్కొన్నారు.. ఇప్పటికైనా మండల జిల్లా స్థాయి ఉన్నత అధికారులు స్పందించి పేట ఉపసర్పంచ్ రాజు గౌడ్ పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. నిరసన చేస్తున్న గ్రామ సర్పంచ్ గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి అక్కడే భోజన కార్యక్రమాలు నిర్వహించారు. న్యాయం జరిగే వరకూ నిరసన ఆపేది లేదని ఈ నిరసన కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయిలో కూడా అవసరమైతే తీసుకెళ్తామని వివరించారు..



## మార్ధి గ్రామం లో ఆఖండ హరినామ సప్తాహం..శ్రీ గజేంద్ర మహారాజు ఆధ్వర్యంలో నిర్వహణ

**కల్హే ర్.18.ఏప్రిల్. ప్రజా జ్యోతి:**
సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ బాడీ గ్రామంలో శ్రీ జ్ఞాన గజేంద్ర మహారాజ్ . దివ్య ఆశీస్సులతో ప్రారంభమైంది మరియు శ్ సంజీవ్ల మహా రాజు ఆధ్వర్యంలో ప్రతిరోజు జగన్మాత స్త్రీ మూర్తులకు అమ్మవారి పూజ కుంకుమార్చన చేస్తున్నారు. భక్తులు ఈ కార్యక్రమానికి అశేషంగా వస్తున్న ప్రజలకు ఆశీస్సులు పొందాలని. విచ్చేస్తున్నారుప్రతిరోజు అల్పాహారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది ఎటువంటి ఆటంకం లేకుండా భక్తులకు అందరికి సహాయ సహకారాలు అందించడానికి మహాజనభక్త వాలంటీర్లు స్థానిక ప్రజలు స్థానిక నాయకులు ప్రతి ఒక్కరు ముందుండి



సాయం సహకారాలు అందించడం గమనియం ప్రతి ఒక్కరు ఈ శబ్దాన్ని పాల్గొని దివ్యదర్శనం పొందగలరని కోరుచున్నారు.

## రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలి

**--మెదక్ ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**




**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్18:**
మండల పరిధిలోని రైయి లాపూర్ గ్రామంలో శనివారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ సర్పంచ్ కుర్మ స్వప్న షేకులు అధ్యక్షతన , స్థానిక ఎస్సై అమర్ నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చిన్నపాటి నిర్లక్ష్యమే ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తుందని, రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటాయని అన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా సురక్షితంగా ఉండవచ్చని సూచించారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు హెచ్చరించిన ఎస్పీ, ప్రమాదం జరిగినప్పుడు వెంటనే స్పందించి 108కు సమాచారం100 పోలీస్ వెంటనే కాల్ చేయాలని సూచించారు గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించిన వారికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన "రహవీర్" రూ.25 వేల నగదు ప్రోత్సాహకం అందజేస్తామని తెలిపారు. కార్యక్రమానికి ముందు రైయి లాపూర్ గేటు నుంచి గ్రామస్తులు, యువకులతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. అనంతరం ఎల్ఈడి టీవీ ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణపై వీడియో ప్రదర్శించారు. ప్రాథమిక పాఠశాలలో ఎస్పీ శ్రీనివాసరావు మొక్కలు నాటారు. నర్సాపూర్ సీఐ జాన్ రెడ్డి, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ మాట్లాడుతూ కౌడిపల్లి మండలంలో జాతీయ రహదారి ఉండటంతో ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, ప్రమాద ప్రదేశాల్లో సేఫ్టీ బోలార్డ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2024తో పోలిస్తే 2025లో రోడ్డు ప్రమాద మరణాలు 61 తగ్గినట్లు వెల్లడించారు. డి డబ్ల్యు ఓ హేమ భార్గవి మాట్లాడుతూ నిర్లక్ష్యం మద్యం సేవించి నడపడం డ్రైవింగ్ లో పోటీ తత్వంతోనే ప్రమాదాల సంఖ్య పెరుగుతుందని అన్నారు నిబంధనలను పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవు అని అన్నారు అనంతరం అతిధులను పంచాయతీ పాలకవర్గం గ్రామ పెద్దలు యువజన సంఘాల నాయకులు శాలువాలతో సత్కరించారు గ్రామ శివారు వరకు డివైడర్ ఏర్పాటు చేయాలని ఎస్పీ శ్రీనివాసరావుకు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, తాసిల్దార్ కృష్ణ, ఏపీఎం సంగీత, ఉపసర్పంచ్ సంతోష్, వార్డు సభ్యులు పోలీసు అధికారులు, గ్రామస్తులు యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన.. చౌదరి సుప్రభాత రావు, కౌన్సిలర్ చరిత

**రామాయంపేట అభివృద్ధిపై చర్చ**

**ప్రజా జ్యోతి రామాయంపేట ఏప్రిల్ 18:**
సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును రామాయంపేట పట్టణానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు చౌదరి సుప్రభాత రావు, ఆయన కుమార్తె, 5వ వార్డు కౌన్సిలర్ చౌదరి చరితలు శనివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసిన వారిలో యువ నాయకులు పృథ్వీ రావు కూడా ఉన్నారు. **రామయంపేట పట్టణ ప్రగతిపై ప్రత్యేక చర్చ:**ఈ భేటీలో మెదక్ నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, రామాయంపేట పట్టణ ప్రగతిపై ప్రధానంగా చర్చించినట్లు చౌదరి సుప్రభాత రావు తెలిపారు. పట్టణంలోని తాజా రాజకీయ పరిస్థితులు, వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను హరీష్ రావు అడిగి తెలుసుకొన్నట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో కౌన్సిలర్లు, బి ఆర్ ఎస్



పార్టీ నాయకులు ఎల్లప్పుడూ ముందుండాలని, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఈ సందర్భంగా హరీష్ రావు సూచించినట్లు తెలిపారు. రామాయంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారన్నారు.

# గ్రామాభివృద్ధికి తోడ్పాటు పెద్ద గొట్టిముక్కుల గ్రామానికి వైకుంఠ రథం అందచేసిన ఫ్లెమింగ్ కంపెనీ

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 18:**

శివ్వంపేట మండలం పెద్ద గొట్టిముక్కుల గ్రామానికి ఫ్లెమింగ్ కంపెనీ యాజమాన్యం వైకుంఠ రథాన్ని అందజేసింది.గ్రామ సర్పంచ్ ఎం. నవీన్ ముదిరాజ్,పాలకవర్గం సభ్యుల కోరిక మేరకు ఈ రథాన్ని అందించారు.రెండు నెలల క్రితం ఫ్లెమింగ్ కంపెనీఎండీప్రకాశ్,రాంకుమార్,హెచ్ఆర్మనోహర్,రాజేందర్లను గ్రామ సర్పంచ్ నవీన్ ముదిరాజ్,పాలకవర్గం సభ్యులు కలిసి గ్రామానికి వైకుంఠ రథం కావాలని విజ్ఞప్తి చేశారు.గ్రామస్తుల విజ్ఞప్తికి స్పందించిన యాజమాన్యం,గ్రామ అభివృద్ధికి సహకరిస్తామని,రెండు నెలల్లో వైకుంఠ రథం అందిస్తామని హామీ ఇచ్చింది.ఇచ్చిన మాట ప్రకారం శనివారం సుమారు ?3 లక్షల వ్యయంతో తయారు చేయించిన వైకుంఠ రథాన్ని కంపెనీ హెచ్ఆర్ రాజేందర్ చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ ఎం.నవీన్,మాజీ ఎంపీటీసీ ధర్మారెడ్డి,పాలకవర్గం సభ్యులకు అప్పగించారు.రానున్న రోజుల్లోనూ గ్రామాభివృద్ధికి సహకరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంజనేయులు,వార్డు సభ్యులు బేరి సాయికుమార్,కాళ్ళ హరీష్,మంత్రి ఎలెందర్,చాకలి ఎలెందర్,నాయకులు



మురళీ,మనోహర్ రెడ్డి,వీరారెడ్డి,బొడ్డు మల్లేశం,బింగి కృష్ణ,కమ్లి నాగేష్,మాసయ్య,పోచయ్య,సామల వెంకటేష్,మోకాల శ్రీనివాస్,జంగం మల్లేశం,అరవింద్ రెడ్డి,అనిల్ రెడ్డి,మంగలి అజయ్,మాదారం రాజశేఖర్,మంగలి శ్రీనివాస్,చంద్రా రెడ్డి,జిట్ట నాగరాజు,మాదారబోయిన రమేష్, మంగలి నిఖిల్,మోకాల కిరణ్,సామల రాము,మాదారబోయిన మల్లేశం,కల్పగురి ఆనంద్,అబ్బసాని బాలు యాదవ్,వాకిటి పెంటా రెడ్డి,కొత్తల మల్లేష్,కమ్మరి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# విజేత హై స్కూల్ లో ఘనంగా పట్టభద్రుల దినోత్సవం

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 18:**

విద్యార్థుల పరీక్షలు పూర్తయి నూతన ఉత్తేజంతో ఉన్నత తరగతిలోకి వెళుతున్న సందర్భంగా నారాయణఖేడ్ విజేత హై స్కూల్ ప్రిన్సిపల్ ఎం. శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పట్టభద్రుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాప్రిన్సిపల్ఎం.శ్రీనివాస్రెడ్డి మాట్లాడుతూ..విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకుని క్రమశిక్షణతో చదువుతూ ముందుకు సాగాలని సూచించారు.పట్టుదల, సమయపాలన, కష్టపడి చదవడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు.ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు



విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగడానికి దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలోపాఠశాలఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలుగు ఉపాధ్యాయుడు సిహెచ్ విఠల్‌కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 18:**

నారాయణఖేడ్ మండలంలోని అబ్బెంద గ్రామానికి చెందిన తెలుగు ఉపాధ్యాయుడు సిహెచ్ విఠల్ తెలుగు సాహిత్యంలో రుద్రమదేవి అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టాను పొందారు. ప్రస్తుతం కోహీర్ మండలం గురుజువాడ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న విఠల్ సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. ఉపాధ్యాయ వృత్తిలో బోధన చేస్తూనే ఉన్నత విద్యను కొనసాగించి డాక్టరేట్ సాధించడం విశేషం. విఠల్ పదవ తరగతి వరకు స్వగ్రామం అబ్బెందలో చదివి, కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా ఐదు సంవత్సరాలు విద్యకు దూరమయ్యారు. అనంతరం డా. బి.ఆర్. అంబేద్కర్ దూర విద్య ద్వారా డిగ్రీ పూర్తి చేశారు. ఐఏఎస్ఈ మాసబ్ ట్యాంక్, హైదరాబాద్‌లో తెలుగు పండిత శిక్షణ పొందగా,ఉస్మానియాయూనివర్సిటీలోపీజీపూర్తిచేశారు.తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి నాయకుడిగా పాల్గొన్న విఠల్, 2012 డీఎస్సీ లో తొలి ప్రయత్నంలోనే విజయం సాధించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చాల్కిలో తెలుగు భాషోపాధ్యాయుడిగా ఉద్యోగంలో చేరారు. విద్యపై మక్కువతో 2018లో ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు విభాగంలో పీహెచ్‌డీ ప్రవేశం పొందారు.తెలుగు సాహిత్యంలో రుద్రమదేవి అనే అంశంపై పరిశోధన చేసి సిద్ధాంత గ్రంథం సమర్పించగా, 4 ఏప్రిల్ 2026న ఉస్మానియా యూనివర్సిటీ ఆయనకు డాక్టరేట్ ప్రకటించింది. విఠల్ విజయాన్ని గ్రామ ప్రజలు, మిత్రులు, బంధువులు, ఉపాధ్యాయులు అభినందిస్తూ, మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆయన విజయగాథ నేటి విద్యార్థులు, ఉపాధ్యాయులకు ప్రేరణగా నిలుస్తోంది.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ.(సర్కారు )బడికి పంపండి' ఉన్నత శిఖరాలను విద్యను పొందండి

**కల్హే ర్.18.ఏప్రిల్. ప్రజా జ్యోతిః**

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం మండల కేంద్రమైన కల్హే ర్ లోని. కృష్ణ పూర్. మార్డి. బీబీపేట్. ఖానాపూర్ (కె)లో శనివారం కృష్ణాపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బడిబాట నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత సౌకర్యాలను విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం



చేసుకోవాలని కోరారు. అర్హులైన పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్ కు బాటలు వేయాలన్నారు. ప్రధానోపాధ్యాయులు జగన్మోహన్ రెడ్డి, నవీన్ రెడ్డి. సిబ్బంది మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లుట్లలో ప్రసన్న ఆంజనేయస్వామి వార్షికోత్సవం

## -- అన్నప్రసాద వితరణ చేసిన చంద్రశేఖర్ రెడ్డి

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 18:**శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలోని ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయంలో 5వ వార్షికోత్సవం సందర్భంగా విశేష పూజలు ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి గ్రామస్థులు విశేషంగా సహకరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లుట్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రాఘవ రెడ్డి గారి కుమారుడు చంద్రశేఖర్ రెడ్డి అన్నప్రసాద వితరణకు అవసరమైన కిరాణా సామాగ్రి,ప్లేట్లు,గ్లాసులు అందజేసి తన వంతు సహాయాన్ని అందించారు.ఆయన చేసిన ఈ సహాయం పట్ల గ్రామస్థులు,దేవాలయ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.వార్షికోత్సవ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.కార్యక్రమం భక్తి భావంతో సాగింది.



# గుండ్లపల్లిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ

## -- ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సహకారంతో రూ.60,000 చెక్ అందజేత

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 18:**నర్సాపూర్ నియోజకవర్గ శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి,శివ్వంపేట మండల భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు,కార్యకర్తల సహకారంతో గుండ్లపల్లి గ్రామానికి చెందిన చిట్టబోయిన సాయి మల్లు ఆంజనేయులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.60,000 చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో గుండ్లపల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు చిట్టబోయిన మహేందర్ యాదవ్,మాజీ సర్పంచ్ పెంజర్ల శ్రీనివాస్ యాదవ్,సీనియర్ పాలకవర్గ సభ్యుడు బోళ్ల సదానందం ముదిరాజ్,బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు యు.వెంకటేష్ గౌడ్,గడ్డం ప్రభాకర్,చిట్టబోయిన దుబ్బయ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# సాగర్ సంఘం (ఉప్పరి )జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ప్రశాంత్ ఎన్నిక

**కల్హే ర్. 18.ఏప్రిల్. ప్రజా జ్యోతిః**

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ కు చెందిన (ఉప్పర) సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడిగా మండలం లోని ఖానాపూర్ (కె) గ్రామానికి చెందిన ప్రశాంత్ నియమితులయ్యారు. శనివారం జహీరాబాద్ పట్టణంలో నిర్వహించిన ఆ సాగర్ సంఘం సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్ నియామకం పత్రం అందజేశారు. సంఘం బలోపేతానికి, కుల బాంధవుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సాగర సంగం యొక్క ముఖ్య ఉద్దేశం అందరూ ఒకతాటిపై ఉండి అందరూ కలిసికట్టుగా శ్రమ ఫలితాన్ని అందరికీ ప్రభుత్వం అందిస్తున్న సహకారాలను సద్వినియోగం చేసుకోవాలని అలాగే మన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలంటే మనము కలిసికట్టుగా ఒక తాటిపై ఉండాలని ప్రశాంత్ తెలిపారు .



# వైభవంగా బోనాల ఉత్సవం



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 18:**
నారాయణఖేడ్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో శనివారం గంగమ్మ తల్లి బోనాల ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బోనాల ఉత్సవం సర్పంచ్ సురేష్ మరియు ఉప సర్పంచ్ సాయిలు ఆధ్వర్యంలో నిర్వహించగా గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బోనాలను తీసుకొని మహిళలు గ్రామంలో నుండి గంగమ్మ తల్లి ఆలయం వరకు చేరుకొని బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గంగమ్మ తల్లి గ్రామ ప్రజలను సుభిక్షంగా ఉంచాలని మొక్కినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గొల్లపల్లి అంగన్వాడీ కేంద్రంలో వార్షికోత్సవ వేడుకలు

**హాజరైన సీడిపిఓ చంద్రకళ**



**కొండాపూర్ ప్రజా జ్యోతి :**
కొండాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో అంగన్వాడీ టీచర్ అరుణ ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీడిపిఓ చంద్రకళ. సూపర్వైజర్ మని పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు సాంస్కృతి కార్యక్రమాలతో అలరించారు. ఈ సందర్భంగా సిడిపివో చంద్రకళ మాట్లాడుతూ వార్షికోత్సవ వేడుకలను జరపడంతో విద్యార్థులు మానసిక ఉల్లాసంతో ఉంటారని అన్నారు. గ్రామ ప్రజలు అంగన్వాడి సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని పిల్లలకు విద్యార్థి దశ అంగన్వాడీ కేంద్రం నుండే ప్రారంభమవుతుందని కావున విద్యార్థులకు పౌష్టిక ఆహారం. చదువు పట్ల మరింత శ్రద్ధ వహించాలని టీచర్లకు సూచించారు. అనంతరం టీచర్ అరుణ తో కలిసి ప్రతిభ కనబరిచిన చిన్నారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ప్రియాంక. చిన్నారులు వారి తల్లులు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దేవర పబ్లిక్ స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**అందోలు, ఎప్రిల్18, (ప్రజాజ్యోతి):** దేవర పబ్లిక్ స్కూల్ జోగిపేటలో యూకేజి, 5వ తరగతి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీ పి. బసవరాజ దేవర, కరస్పాండెంట్ శ్రీ పి. నట్రాజ్ దేవర లు పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి పి. శ్రుతి యూకేజీ, 5వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ.. విద్యార్థులందరూ భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని పాఠశాల యాజమాన్యం ఆకాంక్షిస్తున్నట్లు వెల్లడించారు.




# సురక్షిత ప్రయాణాలే లక్ష్యం 'అరైవ్ అలైవ్'

**రామచంద్రపురం.**
బీహెచ్ఈఎల్ (దీఎజూ) ఆర్డీ క్యాంపస్‌లో ఇటీవల 'అరైవ్ అలైవ్' అనే రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ అంజి రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యాన్ని చేరడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన వాహనదారులకు ఒక వినూత్నమైన సూచన చేశారు. వాహనదారులు తమ డ్యాష్‌బోర్డ్‌పై దేవుడి పటంతో పాటు కుటుంబ సభ్యుల ఫోటోను కూడా ఉంచుకోవాలని కోరారు. ప్రభావం: ఆ ఫోటో డ్రైవింగ్ చేసేటప్పుడు మన బాధ్యతను నిరంతరం గుర్తుచేస్తుంది. కుటుంబం కోసం మనం క్షేమంగా ఇంటికి వెళ్లాలనే ఆలోచన వేగాన్ని నియంత్రించి, ప్రమాదాలను నివారించడానికి ప్రేరణనిస్తుంది. రోడ్డు నిబంధనల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు మరియు ట్రాఫిక్ సిబ్బంది పెద్ద సంఖ్యలో



పాల్గొన్నారు. ప్రయాణంలో అజాగ్రత్త పడకుండా, ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ప్రాణాలను కాపాడుకోవాలని వారు పిలుపునిచ్చారు.

# హుల్గెరా గ్రామంలో బడి బాట కార్యక్రమం

**రాయికోడ్ ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి):**
మండల పరిధిలోని హుల్గెరా గ్రామంలో బడి బాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ( ఎం ఈ ఓ ) జి. నర్సిములు కూలీలు పని చేస్తున్న ప్రదేశాలకు వెళ్లి, వారితో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తల్లిదండ్రులకు తమ పిల్లలను తప్పనిసరిగా పాఠశాలకు పంపించాలని సూచిస్తూ, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలను వివరించారు. ప్రతి విద్యార్థి పాఠశాలలో చేరేలా చేయడం, చదువు మానేసిన విద్యార్థులను తిరిగి పాఠశాలలో చేర్చడం బడి బాట కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరసింహ, ఉపసర్పంచ్ అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్ నగేష్, గ్రామ పెద్దలు,



ప్రధానోపాధ్యాయులు అఖిలేష్, ఉపాధ్యాయులు కోటేశ్వర్, సీఆర్పీ సి.యచ్. రాజు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# అందోలులో మంత్రి దామోదర సుడిగాలి పర్యటన

**-విద్యుత్ ఉపకేంద్రం, ఈ లైబ్రరీ, హెల్ప్ డెస్క్ లను ప్రారంభించిన మంత్రి**

**-సమీకృత భవన సముదాయం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన**

**-తెలంగాణ ప్రభుత్వం లో విద్య, వైద్యానికి సముచిత ప్రాధాన్యం ఉందంటూ పునరుద్ఘాటన**



**అందోలు, ఏప్రిల్18, (ప్రజాజ్యోతి):**
శనివారం మంత్రి దామోదర రాజనర్సింహ అందోలులో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా అందోల్ లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. శివంపేట్ లోని జోగిపేట పాలిటెక్నిక్ కళాశాలలో న్యూలాండ్ ఫౌండేషన్ సీఎస్ఆర్ రూ.43 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన మెకానికల్ వర్క్‌షాప్ షెడ్‌ను మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. పాలిటెక్నిక్ కాలేజీలో డి ఎం ఎఫ్.టి 6లక్షల రూపాయలతో ఏర్పాటుచేసిన హై మాస్ ఎల్ఈడీ 4 స్ట్రీట్ లైట్లను ప్రారంభించారు. అనంతరం, 26 లక్షల రూపాయలతో తోషిబా కంపెనీ సి ఎస్ ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జోగిపేట పాలిటెక్నిక్ కాలేజీకి ఇప్పటివరకు 2 కోట్ల 35 లక్షల 75 వేల రూపాయల సీఎస్ఆర్ నిధులను వెచ్చించి పలు అభివృద్ధి పనులను చేపట్టమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా పాలిటెక్నిక్ అభివృద్ధిపై కాలేజీ విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. పాలిటెక్నిక్ కాలేజీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. పాలిటెక్నిక్ కాలేజీలో గర్ల్స్ హాస్టల్ నిర్మాణానికి, ఇతర విభాగాల వర్క్ షెడ్ ల నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. అనంతరం అందోలులోని సంగుపేట వద్ద నూతనంగా నిర్మించిన విద్యుత్ ఉపకేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. అందోలు పెద్ద చెరువు ట్యాంక్ బండ్ పై 5 కోట్లతో తెలంగాణ టూరిజం రెస్టారెంట్ ఏర్పాటుకు శంకుస్థాపన చేసారు. అందోలు – జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో 20 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక జోగిపేట పట్టణంలో 53 లక్షల రూపాయలతో డి ఎం ఎఫ్ టి నిధులతో నిర్మించిన గ్రంథాలయ భవన మొదటి అంతస్తు కు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ చిట్టిబాబు, కౌన్సిలర్లు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.






# అందోలులో మంత్రి దామోదర సుడిగాలి పర్యటన

**-విద్యుత్ ఉపకేంద్రం, ఈ లైబ్రరీ, హెల్ప్ డెస్క్ లను ప్రారంభించిన మంత్రి**

**-సమీకృత భవన సముదాయం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన**

**-తెలంగాణ ప్రభుత్వం లో విద్య, వైద్యానికి సముచిత ప్రాధాన్యం ఉందంటూ పునరుద్ఘాటన**

**అందోలు, ఏప్రిల్18, (ప్రజాజ్యోతి):**
శనివారం మంత్రి దామోదర రాజనర్సింహ అందోలులో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా అందోల్ లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. శివంపేట్ లోని జోగిపేట పాలిటెక్నిక్ కళాశాలలో న్యూలాండ్ ఫౌండేషన్ సీఎస్ఆర్ రూ.43 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన మెకానికల్ వర్క్‌షాప్ షెడ్‌ను మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. పాలిటెక్నిక్ కాలేజీలో డి ఎం ఎఫ్.టి 6లక్షల రూపాయలతో ఏర్పాటుచేసిన హై మాస్ ఎల్ఈడీ 4 స్ట్రీట్ లైట్లను ప్రారంభించారు. అనంతరం, 26 లక్షల రూపాయలతో తోషిబా కంపెనీ సి ఎస్ ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జోగిపేట పాలిటెక్నిక్ కాలేజీకి ఇప్పటివరకు 2 కోట్ల 35 లక్షల 75 వేల రూపాయల సీఎస్ఆర్ నిధులను వెచ్చించి పలు అభివృద్ధి పనులను చేపట్టమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా పాలిటెక్నిక్ అభివృద్ధిపై కాలేజీ విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. పాలిటెక్నిక్ కాలేజీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. పాలిటెక్నిక్ కాలేజీలో గర్ల్స్ హాస్టల్ నిర్మాణానికి, ఇతర విభాగాల వర్క్ షెడ్ ల నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. అనంతరం అందోలులోని సంగుపేట వద్ద నూతనంగా నిర్మించిన విద్యుత్ ఉపకేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. అందోలు పెద్ద చెరువు ట్యాంక్ బండ్ పై 5 కోట్లతో తెలంగాణ టూరిజం రెస్టారెంట్ ఏర్పాటుకు శంకుస్థాపన చేసారు. అందోలు – జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో 20 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక జోగిపేట పట్టణంలో 53 లక్షల రూపాయలతో డి ఎం ఎఫ్ టి నిధులతో నిర్మించిన గ్రంథాలయ భవన మొదటి అంతస్తు కు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ చిట్టిబాబు, కౌన్సిలర్లు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతిని అడ్డుకునే పార్టీలకు పుట్టగతులు ఉండవ్

**బిజెపి పార్టీ అందోలు అధ్యక్షురాలు పావని ప్రతిపక్షాల తీరుపై ఫైర్**

**మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోవడంతో పేటలో బిజెపి నేతల నల్ల బ్యాడ్జీలు నిరసన**



**అందోలు, ఎప్రిల్18 (ప్రజాజ్యోతి):**
మహిళల అభ్యున్నతిని అడ్డుకునే పార్టీలకు పుట్టగతులు ఉండవని బిజెపి పార్టీ అందోల్ అధ్యక్షురాలు మహేష్కర్ పావని అన్నారు. శుక్రవారం కేంద్ర ప్రభుత్వం చట్టసభల్లో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోయింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బిజెపి పార్టీ స్థానిక జోగిపేట ప్రధాన రహదారి పై నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ అధ్యక్షురాలు మహేష్ గారు పావని మాట్లాడుతూ.. ప్రతిపక్ష పార్టీలు మహిళలు రాజకీయంగా ఎదగాలనుకోవడం లేదని మహిళలు ఎదుగుదలను అడ్డుకునేందుకు అన్ని పార్టీలు కుమ్మక్కై బిల్లును వ్యతిరేకించాయని ఆరోపించారు. మహిళా మణులు అత్యధికంగా చట్టసభల్లోకి వస్తే తమ ఆటలు సాగవని బిల్లును అడ్డుకునేందుకు కుట్రపన్నారన్నారు. మోడీ ప్రభుత్వం మహిళల అభివృద్ధి నీ ఆకాంక్షిస్తూ రాజకీయంగా సముచిత స్థానం కల్పించాలని ఉద్దేశంతో మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్లు కల్పించాలని మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకురాగా ప్రతిపక్ష పార్టీలు రాజకీయ దురుద్దేశంతో వ్యతిరేకించాయని ఈ బిల్లు వీగిపోవడానికి కారణమైన ఏ పార్టీ కూడా భవిష్యత్తులో తమ మనుగడను సాఫీగా సాగించలేదని, భారతీయ మహిళ లోకం మహిళా రిజర్వేషన్ బిల్లుకు అడ్డుపడ్డ ప్రతిపక్ష పార్టీలకు తగిన గుణపాఠం చెబుతుందని అన్నారు. మహిళలు చట్టసభల్లోకొస్తే మీకు అయ్యే నష్టం ఏముంది? అని ప్రశ్నించారు. మహిళల అభ్యున్నతికి అడ్డుకునే ఏ పార్టీ అయినా వినాశకనం కావాల్సిందే అని మహిళలతో పెట్టుకున్న వారు ఇంతవరకు ప్రపంచంలో ఎక్కడా నెగ్గలేరని, మహిళతో పెట్టుకున్న దుర్యోధనుకి, రావణునిడికి వినాశనం తప్పలేదని అట్లే ఇండియా కూటమిలోని కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు కూడా అదే గతి పడుతుందని అన్నారు. ఈ సందర్భంగా నల్ల బ్యాడ్జీలు, నల్ల రంగు గాలి బుగ్గలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి రుద్రారం మానయ్య, అందోల్ అసెంబ్లీ మాజీ కన్వీనర్ ప్రభాత్, అందోల్ నియోజకవర్గం కో కన్వీనర్ మహేష్కర్ సుమన్, అందోల్ మండల ఉపాధ్యక్షులు వణి రమేష్, వడ్ల సత్యనారాయణ, అందోల్ మండల ప్రధాన కార్యదర్శి మ్యాదరి పాపయ్య,, మైనార్టీ మోర్చా ఖలీల్, మాజీ ఆందోల్ మండల అధ్యక్షులు మహేందర్, కడాల రాములు, గడ్డమీద రాజు, కట్ట రవి, ఎర్ర వెంకట్ పోసానిపేట వార్డు మెంబర్ వెంకట్, పుట్టి రమేష్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మరిపెడ మినీ గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

**- ప్రాంతీయ సమన్వయ పి.రత్నకుమారి**

**మరిపెడ,ఏప్రిల్18(ప్రజాజ్యోతి):**
మరిపెడ మండల పరిధిలోని తెలంగాణ గిరిజన మినీ గురుకులం (బాలికల)లో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మహబూబాబాద్ ప్రాంతీయ సమన్వయకర్త పి. రత్నకుమారి తెలిపారు.1వ తరగతి ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశానికి 6 సంవత్సరాల వయస్సు కలిగిన బాలికలు అర్హులని పేర్కొన్నారు.మరిపెడ మినీ గురుకులంలో 1వ తరగతిలో 30 సీట్లు అందుబాటులో ఉండగా,బ్యాక్లాగ్ ఖాళీల కింద 2వ తరగతిలో 4 సీట్లు,5వ తరగతిలో 5 సీట్లు ఉన్నాయని వివరించారు. అదేవిధంగా గోవిందాపూర్ మినీ గురుకులంలో 1వ తరగతిలో 30 సీట్లు, 5వ తరగతిలో బ్యాక్లాగ్ కింద 20 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు.మినీ గురుకులం ఉన్న మండలానికి చెందిన విద్యార్థినులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని,సీట్ల ఎంపిక ప్రక్రియను ఐటిడిఎ ఏటూరునాగారం ప్రాజెక్టు అధికారి సమక్షంలోలాటరీవిధానంలోనిర్వహించనున్నట్లుచెప్పారు.ఎంపికైనవిద్యార్థినులకుఉచితభోజనం,వసతి,నోట్‌బుక్స్‌టెక్స్ట్‌బుక్స్,దుస్తులు,బెడ్‌షీట్స్ తదితర సౌకర్యాలు కల్పించబడతాయని వెల్లడించారు.దరఖాస్తులను ఏప్రిల్ 19, 2026 నుండి మే 5 వరకు సంబంధిత మినీగురుకులంలోనేరుగాసమర్పించాలని సూచించారు.మరిన్ని వివరాలకు మినీ గురుకుల ప్రధానోపాధ్యాయులను సంప్రదించాలని అధికారులు తెలిపారు.

# సంక్షేమ వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:సంగారెడ్డి, ఏప్రిల్ 18:-**
ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20 నుండి 26 వరకు నిర్వహించనున్న సంక్షేమ వారోత్సవాలను సమన్వయంతో, ప్రణాళికాబద్ధంగా విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులకు ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, వారోత్సవాల అమలు పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి రోజు షెడ్యూల్ మేరకు కార్యక్రమాలను నిర్వహించి, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను ప్రజలకు విస్తృతంగా చేర్చాలని సూచించారు.వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థుల కోసం క్విజ్, ఉపన్యాసం, చిత్రలేఖనం, క్రీడా పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేయాలని సూచించారు. వసతి గృహాల్లో గల మరమ్మతులను గుర్తించి, మరమ్మతులకు వెంటనే చేపట్టాలని తెలిపారు.యువతకు ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, కెరీర్ మార్గదర్శకంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేసి, అర్హులైన ప్రతి రైతు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, జిల్లాలో సంక్షేమ వారోత్సవాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని సిఎస్ కు తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్, మండలాల ప్రత్యేక అధికారులు , సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో వారోత్సవ కార్యక్రమాల విజయవంటానికి కృషి చేయాలని సూచించారు. ప్రతి కార్యక్రమం షెడ్యూల్ ప్రకారం అమలు చేయాలని ఆదేశించారు.ప్రతి కార్యక్రమానికి సంబంధించి ప్రజలకు స్పష్టమైన సమాచారం అందేలా చూడాలని సూచించారు. పేరెంట్స్ మీటింగ్‌లను నిర్వహించి, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, పోషకాహారం, విద్యా అవకాశాలపై తల్లిదండ్రులకు వివరించాలని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పాండు, వివిధ సంక్షేమ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# తెలంగాణను అవమానించిన తేజస్వి సూర్యను సస్పెండ్ చేయాలి

**- సిపిఐ(ఎం) డిమాండ్**

**మరిపెడ,ఏప్రిల్18(ప్రజాజ్యోతి):**తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచిన వ్యాఖ్యలు చేసిన బెంగళూరు ఎంపీ తేజస్వి సూర్యను వెంటనే సస్పెండ్ చేయాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ డిమాండ్ చేశారు.మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ప్రజా సంఘాల భవనంలో కామ్రేడ్ బాణాల రాజన్న అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత పార్లమెంటులో చట్టబద్ధంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని భారత్-పాకిస్తాన్ విభజనతో పోల్చడం దేశద్రోహానికి సమానమని మధుసూదన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ వ్యాఖ్యలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని పార్లమెంటు సాక్షిగా అవమానించినట్లేనని అన్నారు.తెలంగాణ రాష్ట్రం అనేది వేలాది ఉద్యమకారుల త్యాగాల ఫలితమని, దాదాపు 1200 మంది ప్రాణత్యాగాలతో సాధించిన విజయమని గుర్తుచేశారు. బీజేపీ ప్రభుత్వం దక్షిణ భారత రాష్ట్రాలపై వివక్ష చూపుతోందని ఆయన విమర్శించారు.మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ విధానంలో 131వ రాజ్యాంగ సవరణ ద్వారా దక్షిణ భారతదేశానికి అన్యాయం జరుగుతోందని ఆరోపించారు.